క్లుప్తంగా

సీపీ నిర్ణయం హర్షణీయం

ఆత్మకూరు : బీఆర్‌ఎస్ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి హింసించిన ఆత్మకూరు ఎస్సై ప్రసాద్‌ను సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవడం హర్షనీయమని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సైను సస్పెండ్ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా నిర్ణయం తీసుకు న్నారని పేర్కొన్నారు. కాగా బుధవారం నిర్వ హించతలపెట్టిన ధర్నాను విరమిస్తున్నట్లు ఈ సందర్భంగా ధర్మారెడ్డి తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఆత్మకూరు : మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాచర్ల లలిత కుటుంబాన్ని మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సదానందం, రాజు, కార్యదర్శి పైడి, ఎంపీటీసీ రామరాజు, కిసాన్‌మోర్చా మండల ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, తిరుపతి, స్వామి, ఓంప్రకాశ్, సాంబయ్య పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం



శాయంపేట : ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ఫణిచంద్రను మంగళవారం స్థానిక ఎంపీటీ సీలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిం చారు. అనంతరం సీఐ రంజిత్‌రావును ఎంపీటీ సీ బాసాని చంద్రప్రకాశ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఎంపీటీసీలు మేకల శ్రీనివాస్, అజ్మీరా ఉమారఘుసింగ్, ఎంపీఓ రంజిత్‌కుమార్ ఉన్నారు.

హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు

కమలాపూర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలు పరిశ్రమలు పెట్టుబడిదారులకు అను కూలంగా మార్చి కార్మికుల హక్కులను హరిస్తున్నాయని తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు జక్కు రాజు మంగళవారం ప్రకటనలో ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29న జిల్లా కలెక్టరేట్‌లోని కార్మిక శాఖ కార్యాల యంలో డీసీఎల్‌కి కార్మికుల పక్షాన మెమోరాం డం సమర్పించనున్నట్లు వివరించారు. భవన నిర్మాణ కార్మికులంతా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

బిట్స్‌లో ఘనంగా వార్షికోత్సవం

నర్సంపేట రూరల్ : మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారులోని బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ (బిట్స్) కళాశాలలో మం గళవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల తో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి హాజరై మాట్లా డారు. విద్యార్థులు మానసికోల్లాసానికి, వారిలో నూతనోత్తేజం నింపడానికి ప్రాధా న్యత ఇస్తున్నట్లు తెలిపారు. మార్చి 7న తల పెట్టిన 'శ్రేష్ఠ' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమాన్ సినిమా మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ అనుదీప్ దేవ్, జైలర్ కావాలయ్య పాట ఫేమ్ సింధూజ శ్రీనివాసన్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కల్చరర్ ప్రోగ్రాం కన్వీనర్, ప్రిన్సిపాల్ సంపత్, బిట్స్ ప్రిన్సిపాల్ హరిహరన్, డీన్ నారాయణ, కోఆర్డినేటర్ విజయ్‌రెడ్డి, కరుణశ్రీ, కోకన్వీనర్ ఫణీంద్ర, ఏఓ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కాంగ్రెస్ నాయకుడి చేయూత

గీసుకొండ : మండలంలోని మనుగొండకు చెం దిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, ప్రముఖ సామాజిక సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి హనుమకొండలోని నయీంనగర్ ప్రాంతానికి చెందిన వాగ్దేవి కళాశాల విద్యార్థులకు పినాకిల్ -2024 కార్యక్రమ నిర్వహణ కోసం మంగళ వారం రూ.1.50 లక్షల సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యా ర్థులు చదువులో రాణించాలని సూచించారు. ఆయనకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాగులు, స్టేషనరీ పంపిణీ

సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామం లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు వరంగల్‌కు చెందిన రోటరీ క్లబ్ ఆధ్వర్యం లో రూ.25 వేల విలువైన స్కూల్ బ్యాగులు, స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల రమేశ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆనందరావు, అనంతుల కుమారస్వామి పలు సూచనలు చేశారు. విద్యా ర్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని ఈ సం దర్భంగా సూచించారు.

కళకళలాడుతున్న పంటపొలాలు

- 6,800 హెక్టార్లలో యాసంగి వరి సాగు
- కలుపు పనుల్లో రైతన్నలు బిజీ
- సూచనలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు



పొలంలో కలుపు తీస్తున్న కూలీలు

ఎల్కతుర్తి : మండల వ్యాప్తంగా యాసంగి వరిసా గుపై రైతన్నలు దృష్టి సారిస్తున్నారు. గతేడాది యాసంగిలో ఆశించినంతా దిగుబడి రాకపోయినా రైతులు నిరాశ చెందకుండా ఈ ఏడాది యాసంగిసా గులో అధిక దిగుబడి వచ్చే విధంగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల్లో జనవరి మాసంలోనే నాట్లు వేయడంతో పంటపొలాలు కళకళలాడుతున్నాయి.

6,800 హెక్టార్లలో వరిసాగు

మండలంలోని 19 గ్రామపంచాయతీలతోపాటు మరో 3 అనుబంధ గ్రామాలు ఉన్నాయి. వీటికి గాను 20 వేల హెక్టార్లలో సాగు భూమి ఉంది. ఇం దులో ఈ ఏడాది యాసంగిలో 6.800 హెక్టార్లలో వరిసాగు నమోదు కాగా, 480 హెక్టార్లలో మొక్క జొన్న, ఇతర విస్తీర్ణంలో మిర్చి, ఇతర పంటలు సాగుచేసినట్లు అధికారులు వెల్లడించారు.

కలుపుతీత పనుల్లో రైతన్న బిజీ

ముందుగా నాట్లు పూర్తి చేసిన రైతులు పంటసా గుపై మరింత దృష్టి సారిస్తున్నారు. కూలీల సాయం తో కలుపులు తీయిస్తున్నారు. చీడపీడలు ఆశించ కుండా ఉండేందుకు సస్యరక్షణ చర్యలు చేపట్టారు. మరికొందరు కాంప్లెక్స్ ఎరువులు చల్లుతున్నారు. దండేపల్లి, వీరనారాయణపూర్, సూరారం, ఎల కతుర్తి, బావుపేట, తిమ్మాపూర్, కేశవాపూర్ గ్రామా లు పూర్తిగా ఎస్సారెస్పీ ప్రధాన కాల్వకు దిగువన ఉన్నాయి. మిగతా గ్రామాలు పూర్తిగా మెట్ట ప్రాం తంలో ఉన్నాయి. ఈ ప్రాంత రైతులు వ్యవసాయ బావులతో పాటు బోర్లు, చెరువునీరు, దేవాదుల కాల్వ నీటిపై ఆధారపడి పంటసాగు చేస్తున్నారు. అయితే కొన్ని పొలాల్లో జింక్‌దాత్ లోపం, సల్ఫేట్ ఇంజూరీ ఉన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. దీనిని నివారించేందుకు పలు సూచన లు చేశారు. దీంతో రైతులు మందులు పిచికారి చేయడంతో పొలాలు కళకళలాడుతున్నాయి.



పచ్చదనంతోఉన్న వరిపైరు

మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడొద్దు

వరిపంటలో రసాయన ఎరువులు మోతాదుకు మించి వాడొద్దు. సేంద్రియ ఎరువులు వాడ కడం వలన పంటలో చీడపీడలు తక్కువ స్థాయి లో ఆశిస్తాయి. చౌడుబారిన నేలల్లో జింక్ సల్ఫే ట్‌ను వారంరోజుల్లో రెండుసార్లు పిచికారి చేయాలి. పంటసాగులో అధిక దిగుబడులు పొందేందుకు రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించాలని. సం దేహాలను నివృత్తి చేసేందుకు ఏఈఓలతో పాటు నేను కూడా అందుబాటులో ఉంటున్నాను. రైతులు పంటలను రక్షించుకునేందుకు మెళకువలు పాటించాలి.

- రాజ్‌కుమార్, ఏఓ

బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- మండిపడిన కాంగ్రెస్ శ్రేణులు



రహదారిపై బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఎల్కతుర్తి : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీం నగర్ ఎంపీ బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో చేపట్టిన ప్రజాహిత యాత్రలో మంత్రి ప్రభాకర్‌గౌడ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని హనుమకొండ-కరీంనగర్ ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో చేపట్టారు. బండి సంజయ్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బండి సం జయ్‌కు తగదని అన్నారు. వెంటనే బహిరంగ క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాహిత యాత్రను అడుగడుగునా అడ్డుకుం టామని హెచ్చరించారు. నాయకులు సుమన్‌గౌడ్, ప్రదీప్, రమేష్, తిరుపతి, అనిల్‌కుమార్, రమే ష్‌బాబు, వెంకటేశ్, అక్తర్, ప్రకాశ్, రవి జగన్, రాజు, రాజయ్య, ఠాగూర్‌రామ్‌సింగ్ పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకోవాలి



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్

ఆత్మకూరు : రుణాలు తీసుకున్న రైతులు సకాలం లో చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ కోరారు. మంగళ వారం మండల కేంద్రంలో ఆత్మకూరు డీసీసీ బ్యాం కు పరిధిలోని సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో భాగంగా 2 లక్షల పైగా రుణాలు పొందిన రైతులు వడ్డీలు చెల్లిస్తే రుణమా ఫీకి అర్హులు అయ్యే అవకాశం ఉందన్నారు. రైతులు సత్వరమే చెల్లించి తమ రుణాలను రెన్యూవల్ చేసు కోవాలని కోరారు. అధ్యక్షులు, కార్యదర్శులు రైతుల వద్ద నుంచి రుణాలు వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ హరిత, బ్యాంక్ మేనేజర్ శ్వేత, సూపర్ వైజర్ రాజేష్, శాయంపేట చైర్మన్ శరత్ బాబు, సంఘం కార్యదర్శులు ఓం ప్రకాశ్, రాజమో హన్, లక్ష్మయ్య, శ్రీనివాస్, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



బుక్కులు పంపిణీ చేస్తున్న రవికుమార్, కావ్య

ధర్మసాగర్ : గ్రామీణ ప్రాంత విద్యార్థులు సృ జనాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నిట్ ప్రొఫెసర్, శాస్త్రవేత్త పులి రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ సాంకేతిక విద్యా సంస్థ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం పదోతరగతి విద్యార్థు లకు ఉన్నతవిద్య, ఉపాధి అవకాశాలపై విద్యా మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆసక్తిగాఉన్న శాస్త్రసాం కేతిక రంగాలను ఎంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో అనూహ్య మార్పులు వస్తు న్నాయని, అప్రమత్తంగా ఉంటూ నెగ్గుకురావాలని అన్నారు. అనంతరం కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య మాట్లాడుతూ.. ఓపిక, సహనం, మానవత విలువలు కలిగిఉన్న విద్యార్థులు వైద్య కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థు లకు ఉన్నతవిద్యా అవకాశాలకు సలహాలు, సహ కారాన్ని నిట్ పూర్వవిద్యార్థుల సంఘం, కడియం ఫౌండేషన్ ద్వారా అందిస్తామని స్పష్టం చేశారు. ఈ మేళాలో ధర్మసాగర్, వేలేరు మండలాలకు చెందిన 200 మంది పదోతరగతి విద్యార్థులకు నిట్ వరం గల్ అలమ్నీ అసోసియేషన్, కడియం ఫౌండేషన్ సంయుక్తంగా లక్ష రూపాయల విలువ గల స్టడీ మెటీరియల్స్, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ప్రొ ఫెసర్ ఆనంద కిశోర్, నాగ్‌ప్రకాశ్‌చారి, సదానందం , సురేందర్, కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, అధ్యాపకులు జ్యోతి, కరుణాకర్, ఆజం, మంజుల, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు



హుండీలు లెక్కిస్తున్న సభ్యులు

నడికూడ : మండలంలోని కంఠాత్మకూర్‌లో జరిగిన సమ్మక్క- సారలమ్మ మినీ జాతర హుండీ లెక్కిం పును మంగళవారం గ్రామస్తుల సమక్షంలో చేప ట్టారు. రూ.2లక్షల36వేల 300 కానుకల రూపంలో వచ్చినట్లు తెలిపారు. అలాగే జాతర ఆవరణలో షాపుల నిర్వహణకు టెండర్ల ద్వారా రూ. 2లక్షల 9వేల 550 వచ్చినట్లు తెలిపారు. మొత్తంగా రూ. 4,45,850 ఆదాయం వచ్చినట్లు జాతర కమిటీ సభ్యులు తెలిపారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న శివం ట్రస్ట్ సభ్యులు

దామెర : శివాలయం పునఃప్రతిష్ఠాపన ఉత్స వాలను విజయవంతం చేయాలని శివం ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రం లో నిర్వహించనున్న ప్రతిష్ఠాపన ఉత్సవాలకు సం బంధించిన కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల29వ తేదీన అంకురార్పణ, మార్చి1న ప్రతిష్ఠాపన యాగారంభం, జలాధివాసం నిర్వహిం చనున్నట్లు తెలిపారు. 2న ప్రాసాద స్నపనవిధి అధివాసములు, ఉత్సవాల్లో చివరి రోజైన 3వ తేదీ ఆదివారం ఉదయం 9.45 గంటలకు శివలింగ ప్రతిష్ఠాపన, దేవతామూర్తుల పునరాన్యసం నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గన్నవరం భువనేశ్వరీ పీఠాధీశ్వరులు కమలానంద భారతిస్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. భద్రకాళి ఆలయ ప్రధాన అర్చ కుడు శేషు, ప్రముఖ న్యాయవాది ముద్దసాని సహో దర్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు శ్రీధర్‌రెడ్డి, పోల్సాని అనిల్ రెడ్డి, చందుపట్ల సత్యవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి, పోల్సాని రాంరెడ్డి, దామెరుప్పుల శంకర్, మేరుగు కుమార్, మిరియాల రవి, రాజుశర్మ ఉన్నారు.

ప్రజాసంకల్పయాత్రకు తరలిరావాలి



మాట్లాడుతున్న విజయ్‌చందర్‌రెడ్డి

పరకాల : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపేందుకు చేపటు తున్న ప్రజా సంకల్పయాత్రలో భాగంగా ఈనెల 29న పరకాలలో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి తెలిపారు. విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రపంచంలోనే భారతదేశం అగ్ర భాగంలో నిలువాలంటే ప్రధాని నరేంద్ర మోదితోనే సాధ్యమవుతుందన్నారు. ఎన్నడూలేని విధంగా సం క్షేమ పథకాలను అమలు చేస్తున్న బీజేపీ ని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించు కోవాల్సిన బాధ్యత ప్రతిఒక్క కార్యకర్త, ప్రజలపై ఉందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం రామా లయం నుంచి వరంగల్ భద్రకాళి దేవాలయం వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. అనంతరం పరకాల పట్టణంలో జరిగే కార్నర్ సమావేశంలో కిషన్‌రెడ్డి ప్రసంగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమా నికి నియోజకవర్గంలోని కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు, సత్యనారాయ ణరావు, దేవునూరి మేఘనాథ్, మంద అయిలయ్య, అసెంబ్లీ కన్వీనర్ ములుక ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్‌లాల్, కార్యదర్శి రామన్న, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, పట్టణ ప్రధాన కార్యద ర్శులు నిరంజన్, విజయ్, కౌన్సిలర్ భద్రయ్య, పూర్ణచారి, రూరల్ అధ్యక్షుడు రవీందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కమలాపూర్ : సెల్‌ఫోన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మండలం లోని శనిగరంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నడికూ డకు చెందిన ప్రశాంత్ ద్విచక్ర వాహనంపై శనిగరం కు వస్తున్నాడు. ఈ క్రమంలో అతనికి ఫోన్‌రావడం తో మాట్లాడుకుంటూ ద్విచక్ర వాహనం నడుపుతు న్నాడు. అదుపుతప్పిన ద్విచక్రవాహనం ఆగిఉన్న ఓ ప్రైవేట్ స్కూల్‌వ్యాన్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రశాంత్‌కు తీవ్రగాయాలు కాగా స్థానికులు 108కి సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

- డీఈలు సామ్యానాయక్, విజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న డీఈ సామ్యానాయక్

దామెర : వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయాలని హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్లు బి.సామ్యానాయక్, ఏ.విజేందర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. పరకాల టౌన్, పరకాల రూరల్, శాయంపేట, ఆత్మకూరు, దామెర సెక్షన్ల సిబ్బందితో మండల కేంద్రంలోని రైతువేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యుత్‌లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మరమత్తు చేసేముం దు వినియోగదారులకు, అధికారులకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. పదోతరగతి, ఇం టర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యం లో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. సిబ్బంది గ్రామాల్లో అం దుబాటులో ఉండాలని వెల్లడించారు. గృహజ్యోతి పథకం ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అన్నారు. విద్యుత్ చౌర్యం చేయకుండా, మీటర్‌ద్వారా వినియోగించుకునేలా చూడాలన్నారు. వినియోగ దారులతో సౌమ్యంగా వ్యవహరిస్తూ వారి సమస్య లను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావే శంలో ఏడీఈ జే.దేవేందర్, ఏఈలు గుర్రం రమేష్, జి.సత్యనారాయణ, కే.విశ్వప్రసాద్, రవికుమార్, రాజ్‌కుమార్, సబ్ ఇంజనీర్ చందన, లైన్ ఇన్స్ పెక్టర్లు, లైన్‌మెన్లు, అన్‌మ్యాన్డ్ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతురక్షణ కమిటీ నియామకం



నియామక పత్రాన్ని అందజేస్తున్న భాస్కర్

శాయంపేట : తెలంగాణ రైతురక్షణ సమితి మం డల అధ్యక్షుడిగా మండలంలోని హుస్సేన్‌పల్లి గ్రామానికి చెందిన అసాల బాపురావును, ప్రధాన కార్యదర్శిగా గోవిందాపూర్ గ్రామానికి చెందిన ఐర బోయిన తిరుపతిని నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మంగళవారం వెల్లడించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు, జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్‌కు ఇరువురు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల రక్షణకు తనవం తుగా సమితి సూచించిన మార్గంలో నడుచుకొని న్యాయం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు చొళ్ల రామరావు, బాపురావు, హింగే రవీందర్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనం గా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈఓగా ఆలూరి సాయిగణేశ్, డిప్యూటీ డీఈఓగా జక్కుల అభినయ్, ఎంఈఓగా బైరి రామ్‌చరణ్, ప్రధానోపా ధ్యాయురాలుగా మంద రోహిణి వ్యవహరించగా 20మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహ రించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు కాసర్ల చంద్రమౌళి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులే సమాజానికి దిక్సూచి అన్నారు. విలువైన ఉపాధ్యాయ వృత్తి గౌరవమైనదని కొనియాడారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్యామలపవన్ అం దించిన జ్ఞాపికలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, రఘు, రజిత విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపి సేవలను వినియోగించుకోవాలి



ఫిజియోథెరపి సెంటర్‌ను పరిశీలిస్తున్న రాధ

ఐనవోలు : మండల కేంద్రంలోని మానవవనరుల కేంద్రంలో ఫిజియోథెరపి కేంద్రాన్ని జిల్లా కమ్యూ నిటీ మొబిలైజేషన్ అధికారిణి బోయినపల్లి రాధ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. శారీరక, మానసిక వైక ల్యం కలిగిన పిల్లలను దృష్టిలో ఉంచుకుని ప్రభు త్వం ఏర్పాటు చేసిన ఉచిత ఫిజియోథెరపి కేంద్రా లను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రతి మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సేవలు అందించను న్నట్లు తెలిపారు. అనంతరం ఐనవోలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి చెందారు. పి ల్లలు క్రమం తప్పకుండా బడికి రావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీహర్షుడు, బీమళ్ల సారయ్య, భవన్, మధుకర్, లక్ష్మయ్య, మహేందర్, మహేందర్‌రెడ్డి, రూప, ఫిజియో డాక్టర్ మమత పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

కమలాపూర్ : ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పరీక్షల చీఫ్ సూపరింటెం ట్లు రాజ్‌కుమార్, డాక్టర్ జీ.అనిత వెల్లడించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ కళాశాలలో పరీక్ష సెం టర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలు జరుగుతాయని అన్నారు. 28న ప్రథమ సంవత్సరం ద్వితీయ భాష పరీక్షకు మొత్తం 465 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించ బోమని స్పష్టం చేశారు. విద్యార్థులు పరీక్ష సమయా నికంటే అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరు కోవాలని సూచించారు.

ఆత్మకూరు : నేటి నుంచి జరగనున్న ఇంటర్మీడి యట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూప రింటెండెంట్ శోభ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. 189 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. నిమిషం ఆలస్యమైన పరీక్షహాల్‌లోకి అనుమతించేది లేదని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు హాల్‌టికెట్‌తో పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని ఈ సం దర్భంగా సూచించారు.

అయ్యప్ప స్వాముల మండల కమిటీ ఎన్నిక

కమలాపూర్ : అయ్యప్ప స్వాముల మండల కమిటీ అధ్యక్షుడిగా పెండెం సురేందర్‌రావు ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో శ్రీధర్మశాస్త్ర ఆలయ ప్రధాన అర్చకుడు ఇందూర్తి జానకిరామయ్య సమక్షంలో నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇమ్మిడిశెట్టి విద్యాసాగర్, దేశిని అయిలయ్య, కార్యదర్శిగా పల్లె నరేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్, కోశాధికారిగా ఎ.రాజు, వలంటీర్ కెప్టెన్‌గా చల్లూరి కోటేశ్వర్, జన రల్ ఎలక్టోరల్‌గా మోటం కుమారస్వామి, డైరెక్టర్లుగా చెరుకు రఘుపతి, ఎ.సు ధాకర్, డి.శ్రీనివాస్, చంద్రమౌళి, కొండ నరేష్, యు.రవి, శ్యాంసుందర్, తరిగొప్పుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. తమ నియామకానికి సహకరించిన వారికి నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. అఖిల భారతీయ ధర్మప్ర చార కమిటీ జిల్లా సంయుక్త కార్యదర్శి పెరుమాండ్ల సమ్మయ్య, కమలాపూర్, పంగిడిపల్లి అయ్యప్పస్వామి ఆలయాల చైర్మన్‌లు నేరెళ్ళ అశోక్, సిందే చంద ర్‌రావు, అయ్యప్ప స్వాముల, తదితరులు పాల్గొన్నారు.